# గాబ్రియేలు

# Gabriel



సుధాకర్ చప్పిడి

Sudhakar Chappidi

చప్పిడి గాబ్రియేలు గారి జీవన చరిత్ర నవలా రూపంలో

Copyright © 2021, Sudhakar Chappidi

All rights reserved.

No part of this publication may be reproduced or transmitted in any form or by any means, electronic or mechanical, including photocopy, recording or any information storage and retrieval system now known or to be invented, without permission in writing from the publisher, except by a reviewer who wishes to quote brief passages in connection with a review written for inclusion in a magazine, newspaper or broadcast.

Published in India by Prowess Publishing,
YRK Towers, Thadikara Swamy Koil St, Alandur,
Chennai, Tamil Nadu 600016

ISBN: 978-1-5457-5405-4

Library of Congress Cataloging in Publication

# విషయాలు


*ముందు మాట* . . . . . . . . . . . . . . . . . . . . . . . . . xi

Chapter 1 మా నాయన వస్తున్నాడు. . . . . . . . . . . . . . . . . . 1

Chapter 2 చప్పిడి రాజరత్నం (సూరయ్య) . . . . . . . . . . . . . . . 7

Chapter 3 ఎస్తేరమ్మగారు (నాగమ్మ). . . . . . . . . . . . . . . . . 15

Chapter 4 సంకెళ్లు . . . . . . . . . . . . . . . . . . . . . . 19

Chapter 5 చిన్న బడిలో చిన్నారి . . . . . . . . . . . . . . . . . . 29

Chapter 6 హైదరాబాదు . . . . . . . . . . . . . . . . . . . . . 47

Chapter 7 జయకాంతమ్మతో వివాహం . . . . . . . . . . . . . . . . 59

Chapter 8 ముగ్గురు రత్నాలు. . . . . . . . . . . . . . . . . . . . 71

Chapter 9 స్వచ్ఛంద పదవీ విరమణ (Voluntary Retirement) . . 83

Chapter 10 సుదీర్ఘ విశ్రాంతి . . . . . . . . . . . . . . . . . . . 89

Ode to Dad . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 95

చివరి మాట. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 97

# Chapter 1
# మా నాయన వస్తున్నాడు

ఎస్తేరమ్మగారు తన కొడుకు పడుకున్న చాప మీద కూర్చొని అప్పటికే 15 నిముషాలైంది "ఒరే చిన్నోడా లేగరా, చాలా సేపయింది తెల్లవారి, లేగరా బాబు" అంటూ అలాగే కొడుకు వైపు ప్రేమతో చూస్తూ కూచుంది. అపుడపుడు కొడుకు తలపై చేయి వేసి మెల్లగా వీపు రుద్దుతూ లేస్తాడని సున్నితంగా ఎదురు చూస్తూ కూర్చున్నది.

మొహం కాళ్లూచేతులు కడుక్కొని అప్పుడే వస్తున్న ఎస్తేరమ్మగారి కూతురు సంపూర్ణ.

"అలా అయితే వాడేప్పుడు లెగాలి, రెండంటియి లేస్తాడు లేదా వాళ్ళ నాన్న వస్తున్నాడని చెప్పు లేస్తాడు" అని కొంటెగా నవ్వుతు ఇంట్లోకి వెళ్ళింది.

"నువ్వుండవే నే నిద్ర లేపుతానుగా, పాపం వాళ్ళ నాన్న కోసం చూసి చూసీ నా చిట్టి తండ్రి ఎప్పుడు పడుకున్నాడో?" అంది ఎస్తేరమ్మగారు.

"అబ్బో మా కష్టపడిపోయాడండి పాపం" అంది సంపూర్ణ అలాగే నవ్వుతు.

ఇంకో రెండు నిముషాలు చూసి ఎస్తేరమ్మగారు మెల్లిగా కొడుకు చెవి దగ్గరగా.

"ఒరే చిన్నోడా ఈ రోజు మీ నాయన వస్తున్నాడురా" అంది.

అమ్మ మాట పూర్తికాకుండానే టక్కున లేచి కూర్చున్నాడు ఆరేళ్ళ గాబ్రియేలు.

అవునుకదూ నాన్న వస్తున్నాడు అనుకుంటూ కళ్ళు నిమురుకుంటూ లేచి నిలుచున్నాడు.

అమ్మ వైపు చూసి "లమ్మోయ్ నాన్న ప్రొద్దున్న వస్తాడా? లేక సాయంత్రం వస్తాడా?"

"ఏమోరా నాకు తెలిదు, కాకపోతే ఇంకో రెండు గంటల్లో వస్తాడు కానీ నువ్వు మాత్రం వెళ్లి కాళ్ళుచేతులు కడుక్కొని, సుబ్బరంగా బట్టలు మార్చుకో" అంది ఎస్తేరమ్మగారు. ఇంకో మాట మాట్లాడకుండా గాబ్రియేలు ఇంట్లోకి వెళ్లి అక్క సంపూర్ణ తో "అక్కా ఓ మోహపుల్ల ఇవ్వు, వెళ్లి మొహం కడుక్కోవాలి" అని అడిగాడు. సంపూర్ణ దూళ్లెంలో గుచ్చిన మహాపుల్లొకటి తీసి తమ్ముడికిచ్చింది. గాబ్రియేలు మొహం కడుక్కోడానికి నీళ్ళ తొట్టి దగ్గరకి వెళ్ళాడు గబగబా వేపకొమ్మ నములుతూ పళ్ళు తోముకోసాగాడు. పళ్ళు తోము కుంటునాడే కానీ ఒకటే ఆలోచన "నాన్న వస్తాడు, నాన్న వస్తాడు, నాన్న వచ్చి నన్ను బడిలో చేరుస్తారు". వారం నుంచి అదే ఆలోచన. రెండు నెలల క్రితం అమ్మ దగ్గరకి వెళ్లి "అమ్మా నేను బడిలోకెళతానే" అని అడిగినప్పుడు "ఆమ్మో అప్పుడే బడిలో కా" అంది, తరువాత "సరేరా మీ అయ్యోచింతర్వాత మీ అయ్యనే అడుగు చేరుస్తారు" అంది. ఆ మాటే గుర్తుపెట్టుకొని వాళ్ళ నాన్న కోసం ఎదురు చూస్తూ వున్నాడు. ఇదిగో ఇప్పుడు వస్తాడు, అదిగో అప్పుడు వస్తాడు అంటూ నెల రోజులనించి ఆశ చూపించినా వారం క్రితం కచ్చితంగా వస్తాడని చెప్పారు. వారం రోజుల్నుంచి ఊళ్ళోనే వున్నా, ఇంటికింకా రాలేదు. ఆకరికి ఈ రోజు కచ్చితంగా వస్తాడని అమ్మ చెప్పడమే కాకుండా ఇరుగుపొరుగు వాళ్ళు చెవులు కొరుక్కోగా విన్నాడు.

"మొహం తుడుచుకుంటూ మరోసారి అమ్మనడిగాడు" లమ్మోయ్, నాన్న నన్ను బడీలో చేరుస్తారుగా?

"సరేరా చేరుస్తాడు, నే చెబుతానుగా, నువ్వా తోదరపడమాకు" అంది.

మొన్నొసారి యాకోబుగాడు ఇంకా యెర్ర శీనుగాడు పలక బుచ్చుకోని ఎక్కడికో వెళుతుంటే, "ఎక్కడికెళుతున్నారు" అడిగాడు గాబ్రియేలు.

వాళ్లిద్దరూ భుజాలెగరేసి "బడీలోకి" అని చెప్పారు.


మెల్లగా వాళ్ళ వెనకాలే వెళ్ళాడు, వాళ్లిద్దరూ విధి చివర వున్న చర్చి దగ్గరి కి వెళ్లి, చర్చికి ఆనుకొనివున్న పూరి పాకలోకెళ్లారు. గాబ్రియేలు మెల్లగా చర్చి గోడకి అనుకుంటూ వెళ్లి పాకలోకి తొంగి చూస్తే, అక్కడ 10–12 మంది చిన్నపిల్లలు నేలమీద కూర్చొని పలక మీద ఏదో రాస్తున్నారు. మాస్టరుగారు వాళ్ళ ముందు నుంచొని అఆలు నేర్పిస్తున్నారు. గాబ్రియేలుకి మనస్సులో ఏదో స్పందన కలిగింది. అప్పుడే అనుకున్నాడు తానుకూడా ఎలాగైనా బడీలోకి వెళ్లాలని.

ఏమైతేనేం ఆఖరికి ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న రోజు రానేవచ్చింది.

## నాన్న వస్తాడు బడిలో చేరుస్తారు

ఇంతకీ నాన్న ఎక్కడి నుండి వస్తున్నాడు?

అసలు నాన్న ఎక్కడికి వెళ్ళాడు?



ఎవ్వరిని అడిగినా సరైన సమాధానం చెప్పడంలేదు.

వస్తున్నాడు వస్తున్నాడు అంటున్నారే గానీ, ఎక్కడి నుండి వస్తున్నారన్న సమాధానం నిన్నటి వరకు గాబ్రియేలుకి తెలియలేదు.

నిన్న సాయంత్రం ఆటలాడుకొని ఇంటికి వస్తుంటే పక్కింటి ఇశ్రాయేలు మామయ్య "ఏరా చిన్నోడా! మీ నాన్న వస్తున్నాడటగా జైలు నుండి" అన్నాడు.

అప్పుడు తెలిసింది నాన్న జైలు కెళ్లారని.

మరి జైలు అంటే ఏమిటి?

పక్క ఊరేమో?

లేదా పెద్ద నగరమో? ఏమయితే ఏమిటి, నాన్న వస్తున్నాడు అదీ చాలా రోజుల తరువాత, మరి వచ్చి నన్ను బడిలో చేరుస్తారు అంతే కావాలి అనుకున్నాడు.

అందుకే ఓ పట్టాన ఒక చోట కాళ్లు నిలవట్లేదు గాబ్రియేలుకి.

మొహం సరిగ్గా తుడుచుకోకుండా ఇంట్లోకి వెళుతున్న గాబ్రియేలుని ఆపి, కండువాతో సుబ్బరంగా తుడిచి అరుగుమీద కూర్చొబెటింది అక్క సంపూర్ణ, సద్ది అన్నంలో మజ్జిగ వేసి తీసుకొచ్చింది. మెల్లిగా ఒక్కొక్క ముద్దా గాబ్రియేలుకి తినిపించింది. తమ్ముడంటే అమితమైన ప్రేమ, గాబ్రియేలు పుట్టిన దగ్గరి నుండి సంపూర్ణమ్మ అతి జాగ్రత్తగా చూసుకునేది. అమ్మ ఎస్తేరమ్మగారు కుప్పలుడవడానికి లేదా ఊళ్ళో ఏదన్నా పనికి వెళ్ళినప్పుడుగాని ఇంట్లో సంపూర్ణనే చక్కగా చూసుకునేది. పరిస్థితుల ప్రభావం వల్ల 14–15 ఏళ్ళ వయస్సుకే సంపూర్ణ పెళ్లి చేయవలసి వచ్చింది. అప్పటి పరిస్థితులు అట్లాంటివి. ఊరికి 5–6 మైళ్ళ దూరంలోనే వున్న ఏటిగట్టు అనే కుగ్రామంలో గంగరాజు అనే అబ్బాయి వున్నాడని బంధువులు చెప్పడంతో తొందర తొందరలో పెండ్లి చేసేసింది. నాన్న వస్తున్నాడని తెలవడంతో, ఏటిగట్టు నుండి కాలినడకనే రెండు రోజుల క్రితం వచ్చింది. నాన్న వస్తున్నాడని మరి తమ్ముణ్ణి చూసి చాలా రోజులైందన్న వంకతో వచ్చేసింది. ఒక్కగానొక్క తమ్ముడు అందులోను చిన్నవాడు, తమ్ముడంటే పంచప్రాణాలు సంపూర్ణ కి అతి గారాబంగా చూసుకునేది.

ఎస్తేరమ్మగారి తొందర ఎస్తేరమ్మగారిదీ, తన భర్త చాలా రోజుల తరువాత ఇంటికి వస్తున్నాడనే కాకుండా చాలా శుభ్రమైన మనిషి కావడం చేత, వారం రోజుల

క్రితమే ఇంట్లో సామానంతా బయటేసి, ఇల్లూవాకిలి అరుగు అంతా పేడతో చక్కగా అలికింది. తెల్ల సున్నం రాయితో ఇల్లంతా ముగ్గులు వేసి ఇంటి ప్రాంగణమంతా రెండు సార్లు ఊడ్చింది.

**ఊళ్ళో వారిని పలకరిస్తూ, వీధిలో వారందరితో మాట్లాడుతూ వారి బాగోగులు తెలుసుకొని తన విషయాలు వివరించి మొత్తానికి ఉదయం 10 గంటలకి ఇంటి వాకిట్లో అడుగు పెట్టారు రాజారత్నంగారు.**

**You’ve Just Finished your Free Sample**

**Enjoyed the preview?**

**Buy:** https://store.prowesspub.com